



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 9 నవంబర్ 2025 ; పేజీలు 8


# మంకరతో రాలుతున్న కంది పూత ...


పాడైతున్న కంది పంట


పెద్దేముల్‌లో ముంచేసిన మంకర

## – లబో దిబో మంటున్న రైతులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 08)ః వారం రోజుల నుండి కురుస్తున్న మంకర పంటలను పాడుచేస్తుంది .ఉదయం 5గంటల నుండి సుమారు 7గంటల వరకు పంట పోలాలతో పాటు రహదారులను మంచేస్తుంది.ముఖ్యంగా కంది పంటలకు మంకర ఓ శుత్రువు. మంకర వచ్చిదంటే కంది పూత రాలడం మొదలైతుంది. అంతేగాకుండా పత్తి పంటలకు ఉన్న గూడు రాలిపోతుంది. మంకర వల్ల కంది పంటకు సుమారు 20 శాతం నుండి 30శాతం వరకు పంటలు పాడై అని రైతులు అంటున్నారు. ఇప్పటికే కురిసిన భారీ వర్షాలకు పత్తి పంటలు పాడైతే, ఉన్న కంది పంటలను మంకర పాడుచేస్తుందని పెద్దేముల్, మారేపల్లి, జనగాం, మంబాపూర్, రుక్మాపూర్, రుద్రారం, ఇందూరు, ఆత్మూర్‌తో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు.కంది పంటలపై ఆశలు పెట్టుకున్న రైతన్నలు దిన దిన కరుస్తున్న మంకరతో నమ్మకం తగ్గిపోతుందని రైతులు అంటున్నారు. ఏది ఏ మైన రైతుకు మాత్రం ఏదో ఓ విదంగా నష్టం జరుగుతుందని రైతులు అంటున్నారు. పత్తితో పాటు కంది పంటలు పాడైతే చేసిన అప్పులు ఏలా అని , సుమారు మూడేళ్ల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు అప్పులు ముప్పవుతున్నాయని అంటున్నారు.

## జూబ్లీహిల్స్ ప్రజలు

# కాంగ్రెస్ వైపే...

- నవీన్ యాదవ్ గెలుపు ఖాయం
- మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి





కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 08): జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పిలుపు మేరకు శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎల్లారెడ్డిగూడ డివిజన్‌లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ... ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ విజయం కోసం ప్రతి డివిజన్‌లో ప్రచారం నిర్వహించడం జరిగిందని,ప్రజా ప్రభుత్వంలోఅందిస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ గెలుపు సాదిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పీఐసీ వెంకట్రామ్‌రెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోధ పాండురంగారెడ్డి,కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రశాంత్ కుమార్, సీనియర్ నాయకులు సురసాని వీరారెడ్డి, గ్రామశాఖ గాదె కుమార్,సురసాని గోపాల్‌రెడ్డి,శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు..



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 8)ః తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా కార్యకర్తల, నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ కేక్ కట్‌చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, గుడిమల్కాపూర్ మర్కెట్ కమిటి చైర్మన్ మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రవణ్‌తో పాటు నాయకులు,

# చేవెళ్లలో రాజేందర్‌రెడ్డి జయంతి వేడుకలు


రాజేందర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాలె యాదయ్య

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 8)ః దివంగతనేత పట్నం రాజేందర్‌రెడ్డి జయంతి సందర్భంగా శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి ప్రభుత్వ చీఫ్‌విఫ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి, షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, పలువురు నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజేందర్‌రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. రాజేందర్‌రెడ్డి జ్ఞాపకార్థంగా ప్రజలకు పలు సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, మాజీ సర్పంచులు మధుసూదన్‌గుప్తా, ఎండీ జహంగీర్, నాయకులు మాణిక్యరెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, మాధవరెడ్డి, రఘువీర్‌రెడ్డి, శంకర్, మాణిక్యం, నర్సింలు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, నాయకులు తదితరులు ఉన్నారు.


రాజేందర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మహేందర్‌రెడ్డి

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

కొందుర్గు, మేజర్‌న్యూస్(నవంబర్ 8): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి, మిఠాయిలను పంపిణి చేశారు. బస్టాండ్ ఆవరణలో ఉన్న వారందరికి ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా, అరటిపండ్లు, కేక్, మిఠాయిలను పంచి పెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోరిగే నరేందర్, మాజీ ఎంపీటీసీ కావలి యాదయ్య, , శ్రీలక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం కమిటి చైర్మెన్ చేవెళ్ల కృష్ణయ్య, నాయకులు భీమారం మాణయ్య కావలి దశరథం, దుర్గని శ్రీను, తీగలపల్లి గోపాల్, సి వేణు, పి మల్లయ్య, ఆశన్నోల్ల అంజయ్య, రాయికంటి రామస్వామి, జి సుబ్బయ్య గౌడ్, టి సుధాకర్, కావలి శ్రీనివాస్, డి లచ్చయ్య, పుర్ర రమేష్, అజీం, నారాయణ, నర్సింగ్, ఏసోప్, మేరాజ్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో కల్వకుర్తి సమగ్రాభివృద్ధి


- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- వివరాలు వెల్లడించిన మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 08): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలంతా బ్రహ్మరధం పడుతున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కొనియాడారని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. గత పాలకుల ఉదాసీనత మూలంగా వెనుకబాటుకు గురైన కల్వకుర్తి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చొరవచూపుతున్న ముఖ్యమంత్రికి నియోజకవర్గ ప్రజలందరి తరపున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారని బికెఆర్ వెల్లడించారు. ఈమేరకు శనివారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు బికెఆర్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ శ్రేణులతో కలిసి జూబ్లీహిల్స్ పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా సిఎం జన్మదిన కేక్‌ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కట్‌చేసి పార్టీ శ్రేణులకు, ప్రజలకు పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కిసాన్‌సెల్ మండల ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి వివరించారు.

# కన్నులపండువగా కొనసాగుతున్న మైసిగండి బ్రహ్మోత్సవాలు

- ఈనెల 10వరకు కొనసాగే ఉత్సవాలకు తరలివస్తున్న వివిధ ప్రాంతాల భక్తులు
- ఉత్సవాల 4వ రోజు అమ్మవారికి వైభవంగా సహస్ర చండీయాగం





కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 08): దక్షిణ తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవత, శివాలయ, రామాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా కొనసాగుతున్నాయి. ఈనెల 10వరకు కొనసాగే ఉత్సవాలలో భాగంగా 4వరోజు శనివారం ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళీ, కార్యనిర్వాహణాధికారిణి ఆర్. స్నేహలతల ఆధ్వర్యంలో అమ్మవారికి సహస్ర ఛండీ యాగాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు జిల్లా నలుమూలల నుండే కాకుండ సమీప జిల్లాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మైసమ్మ దేవతను దర్శించుకుంటున్నారు. ఈసందర్భంగా భక్తులకు ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళీ, కార్యనిర్వాహణాధికారిణి ఆర్. స్నేహలతల ఆధ్వర్యంలో విశాల వసతులు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, ఉత్సవ నిర్వాహకులు అరుణ్‌నాయక్, భాస్కర్ నాయక్, ఆలయ అర్చక, ఉద్యోగులు మాధారం యాదగిరిగౌడ్, బి. చంద్రయ్య, బీచ్యనాయక్, భాను ప్రకాష్, వెంకటరమణ, కృష్ణ , శ్రీనివాస్, రాములు వివిధ ప్రాంతాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక శక్తి ఐక్యత చాటుదాం

– సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు – జిల్లా మహాసభల పోస్టర్ విడుదల

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 08): కార్మిక సంక్షేమానికి వ్యతిరేఖంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో పాటు శ్రమదోపిడి వంటి వాటిని ఎదురించి నిలిచే క్రమంలో కార్మికులంతా ఏకమై తమ శక్తిని చాటాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎన్ రాజు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సిఐటియు అనుబంద సంఘాల నాయకులతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా సిఐటియు మహాసభలను ఈ నెల 10, 11 తేదీలలో రాజేంద్రనగర్‌లోని కాటేదాన్ ప్రాంతంలో నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాజు తెలిపారు. 10 తేదీన నిర్వహించే బారీ భ హిరంగ సభకు పెద్ద ఎత్తున కార్మికశక్తి తరలివచ్చి, మహాసభలను విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించాలన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో చిన్నే, భారీ తరహా పరిశ్రమలు అదికంగా ఉన్నాయని, వాటిని వందల మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. అంతేకాక ప్రభుత్వ స్కిల్ వర్కరు ఆశా, అంగన్‌వాడీ, మద్యాహ్న బోజన కార్మికులు, ఐకెపి, మున్సిపల్, గ్రామ పంచాయితీ కాంటాక్టు కార్మికులు, భవన నిర్మాణ రంగంలో ఉన్న అసంఘటిత కార్మికులు, హమాలీలు అదిక సంఖ్యలో ఉన్నారని వారందరినీ ఏకం చేసి హమాసభలను విజయవంతం చేయాలన్నారు. కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌ల కారణంగా కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. వీటిని ఎదర్కోవడానికి కార్మికులంతా ఏకమై పోరాడాలని భవిష్యత్తులో సీఐటియు ఆద్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు ఉద్రుతం చేస్తామన్నారు. అనంతరం జిల్లా మహాసభలకు సంబందించిన గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఫరూఖ్‌నగర్ మండల కన్వీనింగ్ కమిటీని ఎన్నుకున్నారు, కమిటీ కన్వీనర్‌గా రాజశేఖర్, సభ్యులుగా ఆటో రంగంలో పనిచేస్తున్న బాబు, రాజు, మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న జి రాజు, యాదయ్య, సరిత, జంగయ్య, శ్రీను, రవి మల్లేష్, మహేశ్, లింగం, రాములు, జవహర్, ఎల్లేష్, జయమ్మ, శ్రీదేవి, రమాదేవి, శ్రీలత, సుమలత తదితరులను ఎన్నుకున్నారు.




# ఇందిరమ్మ ఇంటితో నిరుపేదల కళ్లల్లో ఆనందం

– కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి



కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 08): నిలువ నీడలేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసి వారి కళ్లల్లో ఆనందం నింపుతోందని కేశంపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యెన్నం శ్రీధర్‌రెడ్డి అన్నారు. గ్రామంలో నూతనంగా మంజూరైన 14 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల మంజూరు పత్రాలను శనివారం ఆయన లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్బంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పొందిన లబ్దిదారులు ఇప్పుడు సొంతింటిలో ఉంటూ చాలా ఆనందంగా ఉన్నారని తెలిపారు. అనంతరం కొంత మంది లబ్దిదారుల ఇంటి నిర్మాణాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మంగలి శంకర్, భాస్కర్‌గౌడ్, రొయ్యల అంజయ్య, తిమ్మగళ్ల అంజనేయులుతో పాటు లబ్దిదారులు పాల్గొన్నారు.

# రేవంత్‌మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా సి.ఎం జన్మదిన వేడుకలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 08): మాడ్గుల మండల కేంద్రంలో శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను రేవంత్‌మిత్రమండలి జిల్లా అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్‌కమిటి ఎస్సీసెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జింకల భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాడ్గుల మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, సుద్ధపల్లి మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ కమిటి ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు గ్యార నర్సింహ్మా, స్థానిక కాంగ్రెస్ నాయకులు, సూధిని అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటం వద్ద కేక్ కట్‌చేసి ప్రజలకు పంచిపెట్టారు. అదేవిధంగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నెపాక నర్సింహ్మా, మసున విష్ణునేత, గోసుల వెంకటేష్‌యాదవ్, అన్నెపాక కిరణ్, ఎన్ఎస్‌యుఐ నాయకులు మారెపల్లి శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమ నిలకడకై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

## ఆర్.ఎం.సి అసోసియేషన్ అధ్యక్షుడు ఫైళ్ల మోహన్ రెడ్డి

## . పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాలతో రెడీమిక్స్ కాంక్రీట్ పరిశ్రమలు తీవ్ర ఒత్తిడిలో..!



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/కీసర,మేజర్ న్యూస్ (నవంబర్ 8):**
రెడీమిక్స్ కాంక్రీట్ (ఆర్.ఎం.సి) పరిశ్రమలు ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని, పరిశ్రమ నిలకడ కోసం ప్రభుత్వం తక్షణ జోక్యం అవసరమని కీసర మండల ఆర్.ఎం.సి ప్లాంట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఫైళ్ల మోహన్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం కీసర మండల కేంద్రంలోని బండారు నీలం రెడ్డి భవన్‌లో ఆర్.ఎం.సి యజమానుల సమావేశం జరిగింది. ఈ సమావేశం అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. పరిశ్రమ ప్రస్తుత పరిస్థితులు, వ్యయాల పెరుగుదల, మార్కెట్ ధరలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.

**ఉత్పత్తి వ్యయాల పెరుగుదలతో తీవ్ర ఇబ్బందులు:**
ఈ సందర్భంగా ఫైళ్ల మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల కాలంలో క్రషర్ రాయల్టీ పెరుగుదల, డీజిల్ ధరలు, రవాణా ఛార్జీలు పెరగడం, మైన్స్‌లలో లోడింగ్ సమస్యలు వంటి అంశాలు పరిశ్రమను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. "ప్రతి క్యూబిక్ మీటర్ కాంక్రీట్ తయారీలో ఖర్చు 15 నుండి 20 శాతం వరకు పెరిగింది. అయితే మార్కెట్ ధర మాత్రం యథాతథంగా ఉండటంతో పరిశ్రమలు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నాయి" అని అన్నారు.

**చిన్న, మధ్యతరహా ప్లాంట్లకు ముప్పు:**
ఉత్పత్తి వ్యయాలు పెరగడం, ఆదాయం తగ్గడం వల్ల అనేక చిన్న, మధ్యతరహా యూనిట్లు మూతపడే పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాంక్రీట్ సరఫరా తగ్గిపోతే నిర్మాణ రంగం దెబ్బతింటుందని, పెద్ద ప్రాజెక్టులు ఆలస్యమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాయల్టీ, రవాణా రేట్లు, మైనింగ్ నియంత్రణలపై ప్రభుత్వం తక్షణ సమీక్ష చేపట్టి సమతుల్య విధానాలు రూపొందించాలని యజమానులు విజ్ఞప్తి చేశారు. "ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటేనే పరిశ్రమ నిలదొక్కుకుంటుంది. లేనిపక్షంలో ఆర్.ఎం.సి రంగం మాత్రమే కాకుండా మొత్తం నిర్మాణ రంగం కూడా ప్రభావితమవుతుంది" అని ఫైళ్ల మోహన్ రెడ్డి పేర్కొన్నారు.పరిశ్రమ స్థిరత్వం కోసం ఐక్య చర్యగా ఆదివారం రాత్రి నుండి స్వచ్ఛందంగా "డిస్పాచ్ హాలిడే" ప్రారంభించాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. ఇది ఎటువంటి నిరసన చర్య కాదని, వ్యయ సమతుల్యతపై చర్చించేందుకు తీసుకున్న ఆలోచిత నిర్ణయం అని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.మంగళవారం జరగబోయే రాష్ట్ర స్థాయి సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఈ సమావేశంలో హన్మంత్ రెడ్డి, నవీన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, చక్రపాణి, నరేందర్ కుమార్, రవీందర్ రెడ్డి, రాఘవ రెడ్డి, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్ 44 రోడ్డు మరమ్మత్తులు తక్షణమే పూర్తి చేయాలి

## ప్రాజెక్టు డైరెక్టర్‌కు బీజేపీ ఇన్‌చార్జ్ వై.ఎస్.ఆర్. విజ్ఞప్తి



**మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్, 8):**
గత రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న నేషనల్ హైవే% 44 రహదారి విస్తరణ పనుల కారణంగా రహదారులు తీవ్రంగా దెబ్బతిని, ప్రమాదాలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ మేడ్చల్ బీజేపీ ఇన్‌చార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి శనివారం నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ ని కలిశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,.."ప్రాజెక్టు ప్రారంభం నుండి ఇప్పటివరకు మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 71 ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. వీటిలో 112 మంది మృత్యువాత పడగా, 155 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. విస్తరణ పనులు సాగుతున్న పేరుతో రహదారుల మరమ్మత్తులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలను కాపాడటమే ప్రధాన కర్తవ్యమని గుర్తించి, వెంటనే రోడ్లను మరమ్మత్తు చేసి ప్రమాదాలను నివారించాలి. ప్రాజెక్టు పూర్తి చేసేందుకు మా వంతు సహకారం అందిస్తాం," అని పేర్కొన్నారు. దీనికి స్పందించిన ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్,"సంబంధిత కాంట్రాక్టర్‌కు ఇప్పటికే నోటీసులు జారీ చేశాం. ఈ నెల 12వ తేదీ నుంచి రహదారి మరమ్మత్తు పనులు ప్రారంభమవుతాయి. మరో నెలలో రహదారి విస్తరణకు అవసరమైన భూసేకరణను వేగవంతం చేసి, ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేస్తాం," అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలు జెల్లీ శైలజ, జిల్లా నాయకులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు జకట ప్రేమ్ దాస్, కానుగంటి వంశీ విజయ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, రాఘవ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, కంచుకట్ల మహేష్, వంశీధర్ రెడ్డి, గోపు నాగరాజు, అవినాష్ చారి, గౌలికర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (నవంబర్, 8):**




మూడు చింతలపల్లి మండల కేంద్రంలోని వీరారెడ్డి విగ్రహం వద్ద శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జగన్‌గూడ గ్రామంలోని అనాధాశ్రమంలో పండ్లు, బట్టలు పంపిణీ చేసి మానవతా విలువలను ప్రతిబింబించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ మాట్లాడుతూ "ప్రజల సంక్షేమమే తమ సంక్షేమంగా భావించి నిరంతరం ప్రజల సేవలో ఉండే నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి. ఆయన నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోతోంది," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఏ-బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ వంగా లక్ష్మా రెడ్డి, బండి జగన్నాథం, జెర్రి పోతుల నర్సిములు, బస్వా రెడ్డి, వీరేషం గుప్తా, వంగా వెంకటరమణ, రాజేంద్ర ప్రసాద్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, కటికల గోపి ముదిరాజ్, మహేష్, దామోదర్ రెడ్డి, జయాల పాండు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు......

**మోమిన్ పేట్,మేజర్ న్యూస్ (నవంబర్ 08):**
మోమిన్ పేటలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. జిల్లా సీనియర్ నాయకులు వేమారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు స్వీట్లు పంచుకొని సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు కొనింటి సురేష్, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ పి.బాబు, బుచ్చి రాములు, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు వేమారెడ్డి, మాజీ ఎంపీపీ మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ నాయకులు వడ్ల శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ సభ్యులు బాగ్దాద్, సోమారపు రవి, మహంత స్వామి, మండల బీసీ సెల్ అధ్యక్షులు బందయ్య, రామకృష్ణారెడ్డి గిరిసింగ్, సుధాకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, నరసింహారెడ్డి, ఘని, డైరెక్టర్ శేఖర్, శంకరప్ప, చంద్రయ్య, గోపాల్, శాంసన్, సంగమేశ్, రాజు, రవి, సిజ్జు, నాగయ్య, మాజీ ఉపసర్పంచ్ నరేష్, నరేష్ గౌడ్, కాశీనాథ్, మోతిలాల్, కుమ్మరి కృష్ణ, మల్లేశం యాదవ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# గెలుపే లక్ష్యంగా జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్(నవంబర్ 08):కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. శనివారం సోమాజిగూడ డివిజన్‌లో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఏనుగు జంగారెడ్డి,టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కృష్ణ నాయక్,సరికొండ మల్లేష్, పాండు, జగన్,గోవర్ధన్‌రెడ్డి,మమత, శ్రీను నాయక్, నర్సింహ చారీ,పాండుగౌడ్, సౌడపు వెంకటేష్ గౌడ్, కత్తుల వెంకటేష్, పాండురంగారెడ్డి, బాల్‌రాజ్,అప్పారావు,నవీన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

## కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు,అభిమానులు





కందుకూరు, మేజర్‌న్యూస్( నవంబర్ 08): తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను నాయకులు,అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. సీఎం జన్మదిన వేడుకుల సందర్భంగా శనివారం మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు సింగిల్ విండో పీఏసీ చైర్మన్ వెంకట్రామ్‌రెడ్డి,డైరెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి,వీరారెడ్డి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

★టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమాజీగూడ డివిజన్‌లో కేకే కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణనాయక్, వైస్ చైర్మన్ యాదయ్య,ఏఎంసీ డైరెక్టర్ యుగేందర్ గౌడ్, నాయకులు సరికొండ మల్లేష్, పాండు,జగన్, మల్లేష్ యాదవ్,మహిళా అధ్యక్షురాలు మమత, యూత్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్,ఏకుల మహేందర్,గోవర్ధన్‌రెడ్డి,కత్తుల వెంకటేష్, ఎగిరిశెట్టి నర్సింహ,కుమార్,తదితరులు పాల్గొన్నారు.

★సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి,ఇందిరమ్మ కమిటీ మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగం ఆధ్వర్యంలో కందుకూరులోని కస్తూర్బాగాంధీ బాలిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం విద్యార్థులు మిఠాయిలు పంచారు.జీవితంలో సంపూర్ణ ఆరోగ్యం ఉండాలని, అఖండ విజయాలతో మీనాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గుండ్ర సుధాకర్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు సురసాని విఠల్‌రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహ,గడిగె రాములు గౌడ్,మర్ల రాములు యాదవ్, ఎగ్గిడి జగదీష్, ఉపాధ్యాయులు భార్గవి,విమల,శ్రావణి, రమాదేవి,భవాని, అమృత, సుగుణ,మంజుల,అనురాధ,సద్గుణ,ప్రమోద,శ్రవంతి, విద్యార్థులు పాల్గొన్నారు.



# హైదర్ షాకోట్ గౌతమ్ మోడల్ పాఠశాల విద్యార్థులు క్రీడా పోటీల్లో సత్తా చాటారు



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 08) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ గౌతమ్ మోడల్ పాఠశాల విద్యార్థులుమొయినాబాదులోని ఎన్టీఆర్ పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలో సత్తా చాటారు. ఈ పోటీలో 35 పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా. అండర్ 17 ఖో ఖో ఆటలో గౌతమ్ మోడల్ పాఠశాల విద్యార్థులు చక్కటి ప్రతిభను కనబరిచి ద్వితీయ బహుమతులను సాధించారు. ఈ పోటీలో బాలికలతో పాటు బాలురులు లు కూడా పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ మోడల్ పాఠశాల యాజమాన్యం విశ్వనాథ్ గర్జే, వినోద్ చాల్లే, అశోక్ గర్జె, రామ్ సింగ్, ప్రధాన ఉపాధ్యాయులు మధు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లపు శ్రీనివాస్‌కు నివాళులర్పించిన సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 08):రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పల్లపు శ్రీనివాస్ కు నివాళులు అర్పించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్ అన్న పల్లపు శ్రీనివాస్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ మేరకు శనివారం పల్లపు శ్రీనివాస్ దశదిన కార్యక్రమంలో భాగంగా మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని పల్లపు శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలవేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పల్లపు శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటూ, మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్ కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో యంజాల జనార్ధన్, దూడల శ్రీనివాస్ గౌడ్, యంజాల అర్జున్, ఉస్కేమూరి నిరంజన్, గుండు నర్సింగ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు మండల కన్వీనర్‌గా కొంగరి నర్సింహులు



నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 08): నందిగామ మండల కేంద్రంలో శనివారం సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్‌యూనియన్స్ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బీసా సాయిబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి మండల పరిధిలోని వివిధ గ్రామాల గ్రామపంచాయతి కార్మికులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలతో పాటు మధ్యాహ్నభోజన వంట ఏజెన్సీలకు చెందిన 15మంది కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్‌గా కొంగరి నర్సింహులు ఎన్నిక కాగా సభ్యులుగా రాధిక, సంతోష, శోభారాణి, నీలమ్మ, ఈశ్వరమ్మ, బాలమణి, సుగుణమ్మ, పద్మమ్మ తదితరులు ఎన్నికయ్యారు. అదేవిధంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా 4వ మహాసభలకు సంబంధించి రూపొందించిన వాల్‌పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామపంచాయతి, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలతో పాటు మధ్యాహ్నభోజన వంట ఏజెన్సీల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి గారే నాకు న్యాయం చేయాలి

▶▶ మాడ్గులలో దివంగత సూధిని విగ్రహం ఎదుట ఆమనగల్లు మండలానికి చెందిన బాధితురాలి వేడుకోలు

▶▶ వెల్దండ మండలం కుప్పగండ్ల శివారులో తన భర్త కొనుగోలు చేసిన **10**ఎకరాల **06**గుంటల భూమిని తనపేరిట పట్టామార్పిడిలో అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణ

▶▶ తనకు న్యాయం కొరకు ఈనెల **10**న కొట్రగేట్ సూధిని విగ్రహం ఎదుట దీక్ష చేయనున్నట్లు వెల్లడి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 08): మాడ్గుల మండల కేంద్రంలోని కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డుగ్రహీత దివంగ సూధిని జైపాల్‌రెడ్డి విగ్రహం ఎదుట ఆమనగల్లు మండలం విఠాయిపల్లికి చెందిన మంచుకొండ హైమావతి అనే మహిళ తన గోడును వెల్లడించింది. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ విఠాయిపల్లి సర్పంచ్‌గా, ఎంపిటిసిగా పనిచేసిన తన భర్త మంచుకొండ వీరేశం దివంగత కేంద్రమాజీ మంత్రి సూధిని జైపాల్‌రెడ్డికి అత్యంత సన్నిహితులుగా ఉండేవారని, తమ సంత డబ్బులతో వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామశివారులోని 237, 238 సర్వే నెంబర్లలో గల 10ఎకరాల 06గుంటల భూమిని 2006లో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని, 2020 సంవత్సరంలో తన భర్త గుండెపోటుకు గురై మృతిచెందగా అట్టి భూమిని తనపేరిట పట్టామార్పిడి కొరకు వెల్దండ తహసీల్దార్‌ను ఆశ్రయించగా ఫలితం లేకపోవడంతో అప్పటినుండి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులందరికి పలుమార్లు విన్నపించినా ఎలాంటి ఫలితం లేకుండ పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి మేము కుటుంబసభ్యుల్లా ఉంటున్నప్పటికి మాకు న్యాయం జరుగడం లేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. తన భర్త కొనుగోలు చేసిన భూమి తనపేరిట పట్టా మార్పిడి చేసేలా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవచూపాలని కోరుతూ ఈనెల 10న వెల్దండ మండలం కొట్రగేట్ వద్ద ఉన్న కేంద్ర మాజీ మంత్రి దివంగత సూధిని జైపాల్‌రెడ్డి విగ్రహం ఎదుట దీక్ష చేపట్టనున్నట్లు ఆమె వివరించారు. ఈ దీక్షకు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డిలను ఆహ్వానించినట్లు బాధిత మహిళ వెల్లడించారు.

# జాతీయ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌కు నాగచైతన్య ఎంపిక



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 8): తెలంగాణ రాష్ట్ర 17వ జాతీయ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలకు చేవెళ్ల మండలం ఆలూర్ గ్రామానికి చెందిన బి.నాగచైతన్య ఎంపికయ్యారు. ఈనెల 11వ తేది నుంచి 15వ తేది వరకు ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలో జరగనున్న వాలీబాల్ టోర్నమెంట్ పోటీల్లో నాగచైతన్య పాల్గొన్నానున్నారు. విద్యార్థి నాగచైతన్య తల్లిదండ్రులు విఠలయ్య,పద్మ ప్రభుత్వ ఉపాధ్యాయులు.నాగచైతన్య ఆదిబట్ల నారాయణ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. జాతీయ వాలీబాల్ జట్టుకు ఎంపికావడంతో తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించారు. నాగచైతన్య టోర్నమెంట్‌లో విజయం సాధించి భవిష్యత్తులో మంచి క్రీడాకారునిగా ఎదగాలని సూచించారు.

# కేశంపేటలో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు



కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 08): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అన్మగళ్ల రమేస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కేశంపేట మండల కేంద్రంలో కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలను నిర్వహించారు. రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతంర శ్రమిస్తూ నిరుపేదల సంక్షేమం కోసం పనిచేస్తున్న రేవంత్‌రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని నాయకులు ఆకాక్షించారు. అనంతరం నాయకులు కేక్‌ను తినిపించుకుని, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి తాంౡ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు భాస్కర్‌గౌడ్, కరుణాకర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాణి, నాయకులు శ్రావణ్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, గిరియాదవ్, కరుణాకర్‌రెడ్డి, అనసూయమ్మ, రావుల పెంటయ్య, పర్వతాలు తుమ్మల గోపాల్, ప్రకాష్‌గౌడ్, మనోహర్‌గౌడ్, రాములు, జంగయ్య, వెంకటేష్, కృష్ణయ్య, అమేర్, రాఘువేందర్, నాగేష్, పాండు, భీమయ్య, శ్రీకాంత్, హరీష్, నరేందర్, రాజేష్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దేముల్ మండలంలో ఘనంగా సీఎం జన్మదినం



పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 08)ః మండలంలోని తింసాన్‌పల్లితో పాటు పలు గ్రామాలలో శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి జన్మదిన వేడుకలను మండల నాయకులు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు.కేక్ కట్ చేసి జన్మదిన శుభకాంక్షలు తెలియచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్న పథకాలను పలువురు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు తదితరులు పాల్గోన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు




కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 8): రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. శనివారం జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ మండల ప్రచార కార్యదర్శి ఎస్.సోమశేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకుంటూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజు, జహీర్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**- పాలమూరు ముద్దు బిడ్డ, నల్ల మల కొండల్లో పుట్టిన సూరీడు మన రేవంతన్న...**

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలి వెంద్ర ము పల్లి రాజు**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( నవంబరు:8): శనివారం నాడు జిల్లేడు- చౌదరి గూడెం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని కేకును కట్ చేసి,ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యములో ఘనంగా జరిపారు. అనంతరంరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో బి సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కృషి చేస్తున్న మన రెవంతన్న అని ఆయన కొనియాడారు. ఇందిరమ్మ రాజ్యంలో బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి మన రేవాంతన్న అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవి కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు చందునాయక్, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్, వైస్ ప్రెసిడెంట్ సురేందర్, మాజీ సర్పంచ్ శివకుమార్, రామకృష్ణ, మాజీ ఉప సర్పంచ్ ధీమా రాజేష్, నాగేందర్ నాయక్, నీలయ్య, కృష్ణ, యాదగిరి గౌడ్, నర్సింలు, యాదగిరి, గోపాల్, అనంతి, తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ పరిధిలోని ప్రతి బస్తి, కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి - కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి

కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోనీ న్యూ పద్మ నగర్ కాలనీ లో 10 లక్షల నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం కాలనీ వాసులు తో కలిసి పరిశీలించిన చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణ పనుల నాణ్యతా విషయంలో రాజీ పడకుండా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని, రానున్న కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చంపాపేట్ డివిజన్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. చంపాపేట్ డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు



వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మల్లయ్య, హంసరం చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# రాంనగర్ రోడ్డు ప్రారంభం!!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃసాగర్‌లాల్ హాస్పటల్ నుండి బంధన్ ఫంక్షన్ హాల్(రాంనగర్) వరకు సుమారు కోటి రూపాయల వ్యయంతో నూతన రోడ్డు నిర్మాణం పూర్తి అయ్యింది. ఈ సందర్భంగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ , ముఠాజైసింహను బొమ్మలగుడి వద్ద ఘనంగా సత్కరించారు. రాంనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్ ఆధ్వరలో ఈ వేడుక జరిగింది.మన్నె దామోదర్ రెడ్డి, ముచ్చకుర్తి ప్రభాకర్, ముదిగొండ మురళి, గోకనవీన్, కళ్యాణ్ నాయక్, దీన్ దయాల్‌రెడ్డి, బస్తీవాసులు రెహాన్ ఖాన్, శ్రావణ్, ప్రవీణ్, ఎస్.వెంకటేశ్వర్,రమేశ్, జబ్బర్‌బాయ్, సిలువేరు వెంకటేశ్, వెంకటేవ్ మాదిగ, ఎర్రం శేఖర్, మల్లేశ్ యాదవ్, జ్ఞానేశ్వర్ గౌడ్, టీవీరాజు,జి.శ్రీనివాస్, కొండమడుగు మధు పాల్గొన్నారు.

## తెలంగాణ పునర్నిర్మాణ సాధకుడు.. 'సీఎం రేవంత్ రెడ్డి' : వెంకటేష్ యాదవ్

**-జూబ్లీ హిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు....రేవంత్ అన్నకు పుట్టినరోజు కానుక**

**- మల్కాజిగిరిలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు**




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : తెలంగాణ పునర్నిర్మాణ సాధకుడు సీఎం రేవంత్రె రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షుడు తూముట్ల.వెంకటేష్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్ల మెంట్ నియోజకవర్గం ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో కేక్ కట్ చేసి తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 56 వ పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించా రు. హ్యాపీ బర్త్ డే రేవంత్ అన్న అంటూ విషెష్ తెలియజేశారు.అనంతరం తూముట్ల వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచేందుకు సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నా రు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మేరకు 20 నెలల పాలన లోనే ఆరు గ్యారెం టీ లను విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందని కొనియాడారు. మౌలాలి, మల్కాజిగిరి, ఆనంద్ బాగ్,గౌతంనగర్ డివి జన్ ల అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్, జీడి.సంపత్ గౌడ్, నోరి సత్యమూర్తి, వైనాల ప్రవీణ్ మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనను విజయవంతంగా కొనసాగిస్తు న్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదినోత్స వ శు భాకాంక్షలు తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యా లతో ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరో పదేళ్లు తన సేవలు అందజేయాలని వారు ఆకాంక్షించారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో అందరినీ కలుపుకొని పోయి దొరల పాలన విముక్తి కోసం నిరంతరం అలుపెరగని పోరాటం చేస్తేనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్నారు. దొరల అహంకారాన్ని పేద ప్రజల అణిచివేతకు మధ్యలో జరిగిన పోరా టానికి రేవంత్ రెడ్డి నాయకత్వం వహించి ప్రజా తెలంగాణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయ డంలో తనకు తానే సాటి అని నిరూపించుకు న్నారని కొనియాడారు. తెలంగాణ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్ని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ రేవంత్ రెడ్డి అన్న ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి



పోయే విధంగా పనులు చేస్తున్నారని సన్నబియ్యం, రేషన్ కార్డులు మంజూరు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సుప్రయాణం, రూ 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల వరకు జీరో బిల్ , రైతులకు రూ 2 లక్షల రుణమాఫీ, రైతుబంధు తదితర సంక్షేమ పథకాలను వారు వివరించారు. ఇదే స్ఫూర్తితో ఈ నెల 11న జరగబోయే జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయదుందభీ మోగించబోతుం దని, ఇది జూబ్లీహిల్స్ ప్రజలు రేవంత్ రెడ్డికి ఇచ్చే పుట్టినరోజు కానుకగా వారు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి బీ బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీకే శ్రీనివాస్, సీనియర్ నాయకులు పి.చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ ఎస్ ఆర్ ప్రసాద్, పిట్టల శ్రీనివాస్, ఇందిరా చంద్రశేఖర్, బాబు,సత్యనారాయణ, పిట్టల నాగరాజు, సంతోష్ రాందాస్ ముది రాజ్, దేవదాస్, సత్యనారాయణ, అలీ, హమీద్, ఫరూక్, మైముదాబేగం, షకీల్, సయ్యద్ మబ్బు, ఫరీద్, ఆశ, ఆగమయ్య, కొండగౌడ్, బ్రహ్మయ్య, సిరిగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో సీఎం రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 8): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే కాలె యాదయ్య నాయకులతో కలిసి కేక్‌కట్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేస్తున్న సీఎంకు భగవంతున్ని ఆశీస్సులు మెండుగా ఉండాలని వేడుకున్నారు. పేదలకు అనేక సంక్షేమాభివృద్ధి పథకాలు అందిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల సోసైటీ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మాజీ సర్పంచులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, జహంగీర్, పడాల ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, నాయకులు రవీందర్, మహేష్, మాణిక్యం తదితరులు ఉన్నారు.



# తల్లిదండ్రుల భాగస్వామ్యంతో పిల్లలు అభ్యాస యాత్రకు కొత్త ఊపు

### "లార్డ్స్ స్కూల్ జిల్లెలగూడలో పి ఒ పి కార్యక్రమాలు ఉత్సాహభరితం..."




బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 08): లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, జిల్లెలగూడ శాఖలో శనివారం నిర్వహించిన (పి ఒ పి ) తల్లిదండ్రుల అవగాహనా మరియు తల్లిదండ్రుల భాగస్వామ్య కార్యక్రమం ఉత్సాహపూర్వకంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ... విద్యార్థుల ప్రారంభ విద్యా ప్రయాణం, పాఠశాల లక్ష్యాలు, అభ్యాస విధానాలు, అలాగే పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రుల కీలక పాత్రపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహించబడినట్లు తెలిపారు. తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని, పాఠశాల బోధనా విధానాలు, విలువల ఆధారిత విద్యా కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పిల్లల అభ్యాసానికి అనుకూలంగా అమలు చేస్తున్న క్రియాశీల బోధన (కార్యకలాపాల ఆధారిత బోధన) విధానాల ప్రాముఖ్యతను వివరించారు. తదుపరి నిర్వహించిన పెప్ కార్యక్రమంలో, తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి వివిధ ఆటలు, సృజనాత్మక కార్యకలాపాల్లో పాల్గొని ఆనందించారు. పిల్లలతో సమయం గడపడం, వారిని ప్రోత్సహించడం, వారి చిన్న పురోగతులను గుర్తించడం ఎంతో అవసరమని పాఠశాల డీన్ బి. సతీష్ కుమార్ పేర్కొన్నారు. పాఠశాల డైరెక్టర్ సిద్ధాల శ్రీలత మాట్లాడుతూ.. పిల్లల అభ్యాస పద్ధతులపై అవగాహన పెంచడానికి తమ విలువైన సమయాన్ని కేటాయించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసేలా సహకరించిన తల్లిదండ్రులు, విద్యార్థులు, సిబ్బందికి పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. ఎల్. మరియన్ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

# తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు ఆర్థిక సాయం

### –చిన్నారులకు చేవెళ్ల వాస్తవ్యులు సహకారం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 8): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ స్టేజీ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో వికారాబాద్ జిల్లా యాలాల మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన బందప్ప, లక్ష్మి దంపతలు ప్రాణాలు కోల్పోయారు. తల్లిదండ్రులు కోల్పోయి ఇద్దరు కూతుళ్ళు శివలీల, భవానీలు అనాథలు మారారు. చిన్నారులకు చేవెళ్ల వాస్తవ్యులు సహాయ సహకారాలు అందించారు. చేవెళ్ల మండలం గొల్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ లొంక శ్రీనివాస్ గౌడ్ రూ. 1లక్ష, బీఆర్ఎస్ యువనాయకులు కందికొండ విగ్నేష్ గౌడ్ రూ. 20వేలు, చేవెళ్లలోని పలువురు తమకు తొచినంత సహాయం అందించారు. శనివారం హాజీపూర్ గ్రామానికి వెళ్లి చిన్నారులకు రూ. లక్ష 20వేలు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...చేవెళ్ల మండలం మిర్జాగూడ స్టేజీ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చాలా బాధాకరమన్నారు. 19 మంది చనిపోవడం దురదృష్టకరమని, తల్లిదండ్రులు కోల్పోయి చిన్నారులు అనాథులుగా మారారని, తమకు తోచినంత సహాయం అందించామన్నారు. చిన్నారుల భవిష్యత్తు కోసం ప్రభుత్వంతో పాటు ప్రతి ఒక్కరు తమకు తోచినంత సహాకారం అందించాలని సూచించారు. చిన్నారులకు ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ యువనాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి చిన్నారుల కుటుంబానికి రూ. 2లక్షలు అందజేస్తామని ప్రకటించారు. వారి వెంట ఉరెళ్ల మాజీ సర్పంచ్ జహంగీర్ తదితరులు ఉన్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించగల సమర్ధ నాయకుడు నవీన్ యాదవ్

### "జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారంలో మహేశ్వరం నేతలు"



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 08): రాష్ట్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగాలంటే కాంగ్రెస్ పార్టీనే ప్రజల భవిష్యత్తు భరోసా.. జూబ్లీహిల్స్ ప్రజల సమస్యలను పరిష్కరించగల సమర్ధ నాయకుడు నవీన్ యాదవ్ అని పలువురు నేతలు పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా పార్టీ నేతలు విస్తృతంగా ప్రచారంలో పాల్గొన్నారు. ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలో జరిగిన ఈ ప్రచార కార్యక్రమంలో నేతలు అభ్యర్థి నవీన్ యాదవ్‌తో కలిసి ప్రజలను కలుసుకొని, రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలంటే కాంగ్రెస్ పార్టీనే ప్రజల భవిష్యత్తు భరోసా అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజల సమస్యలను పరిష్కరించగల సమర్ధ నాయకుడు నవీన్ యాదవ్ అని విజయం వైపు నడిపించాలిని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బాల్ నింగని జంగయ్య, 19వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మీ శెట్టి మనోహర్ బాబు, మహేశ్వరం నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ సెల్ కోఆర్డినేటర్ చి. అరుణ్ జ్యోతి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తొట్ల భాను ప్రసాద్, బాబాయ్ తదితరులు పాల్గొన్నారు.

# వినూత్నంగా వనభోజనాలు!!

ముషీరాబాద్, మేజర్‌న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ప్యారడైజ్, నివి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గాంధీనగర్‌లో వినూత్నంగా వనభోజన కార్యక్రమం నిర్వహించారు. గాంధీనగర్ డివిజన్‌తో ఏర్పాటుచేసిన మహిళల ఉచిత కట్టు ,మగ్గం, బ్యూటీషియన్–శిక్షణ పొందుతున్న మహిళలు ఈ వనభోజనాల్లో పాల్గొన్నారు. గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఏ.పావని వినయ్‌కుమార్ పాల్గొని మహిళల సాధికారిత, స్నేహం, ప్రతిభను కొనియాడారు.




## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం పక్కా..

**- బిఆర్ఎస్ పై మొగ్గు చూపుతున్న ఓటర్లు - మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పాద కంటి వెంకటేష్**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( నవంబరు:8): శనివారం నాడు ప్రచారములో బాగంగా చౌదరి గూడెం మండల పరిధిలోని అన్ని గ్రామాల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున జూబ్లిహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జూబలీహిల్స్ రహమత్ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చౌదరి గూడెం మండల ము లోని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విస్తృత ప్రచారం చేసినట్టు స్థానిక మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పాద కంటి వెంకటేష్ తెలిపారు. ఎక్కడకు వెళ్లినా బి ఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీత భారీ మెజార్టీ తో గెలుస్తుందని గట్టిగా చెపుతున్నారని వెంకటేశ్ తెలిపారు. వెంకటేశ్ మాట్లాడుతూ ఎదీమైన బి. అర్. ఎస్ పార్టీ గెలుస్తుందని జోస్యం చెప్పారు. మేము షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కుమారుడు మురళి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించా మని ఆయన తెలిపారు.

## మాల్‌లో విద్యుత్ తీగలు తగిలి వ్యక్తి దుర్మరణం



యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 8): యాచారం మండలం మాల్ గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ తీగలు తగిలి వెంకటేష్ గౌడ్(40) అనే వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నాగార్జునసాగర్ రహదారి, బకాసూర్ రెస్టారెంట్ సమీపంలో వెంకటేష్ గౌడ్ నూతన భవన నిర్మాణం చేపట్టారు. నూతన భవనానికి అతి సమీపంలో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ఉండడంతో తన భవన నిర్మాణ పనిలో నిమగ్నమైన వెంకటేష్ విద్యుత్ తీగలు తగిలి షాక్ రావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు వివరించారు. ఈ సంఘటన ముమ్మాటికి విద్యుతాధికారుల నిర్లక్ష్యం వల్లనే జరిగిందని ఆరోపిస్తూ సాగర్ రోడ్డుపై స్థానికులు ఆందోళన చేశారు. మృతి చెందిన వెంకటేష్ గౌడ్ కుటుంబ సభ్యులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ శకావత్‌కు ఘన స్వాగతం



కొత్తూర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 08): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కి మద్ధతుగా ప్రచారం నిర్వహించడానికి విచ్చేసిన కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ శకావత్ కు శనివారం కొత్తూర్ మండల బిజెపి నాయకులు ఎర్రవెల్లి నాగరాజు చారి, అరవింద్ మీర్జాలు ఘనంగా స్వాగతం పలికినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల బిజెపి, బిజెపి మోర్చాల నాయకులతో కలిసి లంకల దీపక్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలను అభ్యర్థించడం జరిగిందని వారు చెప్పారు. కేంద్రమంత్రికి స్వాగతం పలికినవారిలో కొత్తూర్ మండల బిజెపి నాయకులతో పాటు వివిధ మండలాల పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నట్లు ఎర్రవెల్లి నాగరాజు చారి, అరవింద్ మీర్జా తెలిపారు.

### వృద్ధాశ్రమంలో ఉత్సాహంగా...

# సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

## వృద్ధులతో కేక్ కట్ భోజన విందు, సేవామయ వాతావరణం





**కీసర,మేజర్ న్యూస్ (నవంబర్, 8):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి చౌరస్తాలో ఉన్న ఆదర్శ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ వృద్ధాప్య ఆశ్రమంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ వేడుకను మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మరియు దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్ప రామారావు అధ్యక్షతన జరిగింది. వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి, భోజన విందు ఏర్పాటు చేశారు. ఆశ్రమ వాతావరణం ఆనందభరితంగా మారింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ, “సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా మనసుకు తృప్తి లభిస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వృద్ధులతో సమయం గడపడం మాకు గౌరవంగా భావిస్తున్నాం. రాష్ట్ర అభివృద్ధి దిశగా ఆయన చేస్తున్న కృషి ప్రేరణదాయకం” అని తెలిపారు. వృద్ధులు నేతలతో మాట్లాడి ఆనందం వ్యక్తం చేశారు. “మా కోసం ఇంత మంచి కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది” అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ టీజేఎస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, దమ్మైగూడ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సంజీవ రెడ్డి, బాల్ రెడ్డి, గోవింద్ సింగ్, మాదిరెడ్డి రాజిరెడ్డి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలులో నిర్లక్ష్యం విడనాడాలి

**రామాయంపేట మేజర్ న్యూస్**

కుటుంబ యాజమాని మరణిస్తే తక్షణ ఆర్దిక సహాయం కింద 20 వేల ఆర్థిక సహాయం అందించే కేంద్ర ప్రభుత్వ ప్కమైన జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని(ఎఫ్ ఎన్ బియస్) అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలని ,ప్రజలుసద్వినియోగం చేసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్( డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. శనివారంనాడు నిజాంపేట మండలం కేంద్రం లో డిబిఎఫ్ అధ్వర్యంలో పథకం పై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూకుటుంబ యాజమాని మగ,ఆడ ఎవరైన 18 సంవత్సరాల వయస్సు నుండి 60 సంవత్సరాల వయస్సు లోపు వారు ప్రమాదవశాత్తు లేదా సహజంగా మరణించిన వారి కుటుంబ సభ్యులు ఈ పథకానికి అర్హులని శంకర్ చెప్పారు. పేద ,మధ్యతరగతి కుటుంబ యజమాని మరణిస్తే అ కుటుంబం ఆర్దిక ఇబ్బందులు ఎదుర్కోంటారన్నారు.2017 సంవత్సరం నుండి మరణించిన వారి కుటుంబ సభ్యులు ఈ పథకానికి అర్హులన్నారు.ఈ పథకం పై ప్రజలకు ప్రభుత్వం, సామాజిక సంస్థలు అవగహన కల్పించాలని శంకర్ కొరారు.ఈ పథకం కోసం దరఖాస్తు తోబపాటు మరణించిన కుటుంబ యజమాని మరణ ధృవీకరణ పత్రం తో పాటు అధార్,కులం, అదాయం,కుటుంబ వారసత్వ సర్టిఫికేట్, ఐకెపి అధికారుల నుండి నొ డ్యూ సర్టిఫికేట్ తీసుకొని మి సేవ లేదా తహసీల్దారు కార్యాలయం లో దరఖాస్తు చేసుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజివ్, కొమ్మాట బాబు,యంఅర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు గరుగుల శ్రీనివాస్ కొమ్మాట సుధాకర్, టంకరి నవీన్, భిక్కనూరు స్వామి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాంపూర్ గ్రామానికి చెందిన మనుబోతు నరెష్ తల్లి మైసవ్వ ఇటీవల చనిపోయినందున ఆ కుటుంబానికి పరామర్శకుటుంబ సభ్యులను డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్ లు పరామర్శించారు.నరెష్ తల్లి మైసవ్వ మరణించిన విషయం తెలుసుకొని శనివారంనాడు రాంపూర్ కు వెళ్ళి మైసవ్వ చిత్రపటానికి నివాళులు అర్పించారు.



# విజయరత్న పాఠశాలలో ఇంగ్లీష్ ఫెయిర్ సందడి

## విద్యార్థుల సృజనాత్మక ప్రాజెక్టులకు ప్రశంసల వెల్లువ




**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 08):**

విజయరత్న పాఠశాలలో విద్య మాత్రమే కాకుండా విద్యార్థుల్లోని సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికితీయడంలో సంస్థ ఎప్పుడూ ముందుంటుందని పాఠశాల డైరెక్టర్లు విజయ్ సేనారెడ్డి, నరేంద్రనాథ్, నరసింహారావు, శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పోచారం మున్సిపాలిటీ పరిధి చౌదరిగూడ విజయపురి కాలనీలోని విజయరత్న పాఠశాలలో శనివారం ఇంగ్లీష్ ఫెయిర్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన పలు వినూత్న ప్రాజెక్టులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఏ.ఐ టెక్నాలజీతో రోబో, రోజువారి జీవితంలో సెల్‌ఫోన్ వినియోగంపై అవగాహన మోడల్స్, మాతృభాష ద్వారా ఇతర భాషల అభ్యాసం వంటి ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రతి మోడల్‌లో కనిపించిన సృజనాత్మకతను తల్లిదండ్రులు, యాజమాన్యం ప్రశంసించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో శ్రేష్ఠ ఫలితాలు సాధించి విజయశిఖరాలను అధిరోహించే రత్నాలుగా దేశానికి సేవ చేయాలనే లక్ష్యంతో సంస్థ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు మరింతగా రాణించి శ్రేష్ట ఫలితాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# ప్రజల మనసుల్లో చోటు దక్కించుకున్న నాయకుడు రేవంత్ రెడ్డి

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి శుభాకాంక్షలు




**మేడ్చల్,మేజర్ న్యూస్ (నవంబర్, 8 ):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 56వ జన్మదినాన్ని పురస్కరించుకొని, గౌడవెల్లిలోని కృషి హోమ్స్ లో శుభాకాంక్ష కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధికార ప్రతినిధి గరిశెల సురేందర్ ముదిరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ కూడా పాల్గొన్నారు. చిన్నారులతో కలిసి కేక్ కటింగ్ చేసి, పండ్లు పంచిపెట్టి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, “జెడ్పీటీసీ స్థాయి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగి, ప్రజల సంక్షేమానికి అంకితభావంతో సేవలందిస్తున్న నాయకుడు రేవంత్ రెడ్డి. ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిన ఈ నాయకుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం,” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో గౌడవెల్లి మాజీ సర్పంచ్ గరిశెల సురేందర్ ముదిరాజు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ గౌడ్, మేడ్చల్ సొసైటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దుర్గం శివశంకర్ ముదిరాజ్, రేగు రాజు కురుమ, మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి (మేడ్చల్), ఎర్రవల్లి విఘ్నేష్వర్ రెడ్డి (ఎల్లంపేట్), యూత్ కాంగ్రెస్ నాయకులు నవీన్ ముదిరాజ్, లవంగు రాకేష్ వంజరి, నాగరాజు గౌడ్, మాజీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి, సల్ల వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచులు భేరి ఈశ్వర్, సంజీవరావు, అలాగే స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు, అభిమానులు, కృషి హోమ్స్ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగదాంబ మాత సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట

# ఉత్సవం ఘనంగా ప్రారంభం

## అన్నోజిగూడలో తొలి రోజు ప్రత్యేక పూజలు



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 08):** పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలో నిర్మించిన శ్రీ జగదాంబ మాత, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ నూతన దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శనివారం వైభవంగా ప్రారంభమైంది. ప్రతిష్టోత్సవాల తొలి రోజు శాస్త్రోక్తంగా నిర్వహించిన వివిధ పూజా కార్యక్రమాలతో ప్రాంతం అంతటా ఆధ్యాత్మిక వాతావరణం అలుముకుంది. ఉదయం గణపతి పూజతో ప్రారంభమైన ఈ వేడుకల్లో పుణ్యాహవాచనం, రక్షాబంధనం, పంచగవ్యప్రాశనం, ఋత్విక్ వరణం, ప్రతిష్ఠ సంకల్పం, దీక్షధారణ వంటి పూజా కార్యక్రమాలను వేధపండితులు నిష్ఠగా నిర్వహించారు. అనంతరం మంటపారాధన, అఖండదీపస్థాపన, అగ్నిప్రతి ష్ఠాపనం, గణపతి హోమం విజయవంతంగా పూర్తి చేశారు. సాయంత్రం 6 గంటలకు దేవస్థాన విగ్రహాలను భక్తుల ఊరేగింపుతో గ్రామ వీధులలో పారంపరికంగా ప్రదర్శించారు. మంగళహారతి అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేయగా, భక్తుల సందడి మందిరాన్ని కిక్కిరిసేలా చేసింది. తండా పెద్దలు, గ్రామ పెద్దలు పాల్గొనడంతో కార్యక్రమానికి మరింత శోభ చేకూరింది. ప్రత్యేక పూజల్లో రవీందర్ రెడ్డి, బిజేపీ పార్టీ ఎస్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నానావత్ బిక్కునాథ్ నాయక్, మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, ఆలయ కమిటీ సభ్యులు జితేందర్ నాయక్, తౌర్య నాయక్, నాయక్ రాంసింగ్, తారాసింగ్, రమేష్ నాయక్, జగన్ నాయక్, వి.రాంసింగ్ నాయక్, గుగులోత్ గోవింద్ నాయక్, చరణ్ నాయక్, రూప్ సింగ్ నాయక్, నానావత్ సీతారం నాయక్ తదితరులు పాల్గొన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రతిష్టోత్సవాలు ఆదివారం ప్రధాన కార్యక్రమాలతో కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# కీసరగుట్టలో ఐఎఫ్ఎస్ అధికారి క్షితిజా కుటుంబ సమేతంగా స్వామి దర్శనం

## ప్రత్యేక అభిషేకం, ఆశీర్వచనం కార్యక్రమం

**కీసర, మేజర్ న్యూస్ (నవంబర్ 8):**




రాష్ట్ర ఎస్సీడీడీ కమిషనర్ (ఐఎఫ్ఎస్) క్షితిజా కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ రామలింగేశ్వర స్వామివారిని కీసరగుట్టలో శనివారం ఉదయం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక అభిషేకం, ఆశీర్వచనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ తాటకం నారాయణ శర్మ కమిషనర్ క్షితిజా దంపతులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేదమంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించగా, అర్చకులు ఆలయ మర్యాదలతో ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారి వినోద్ కుమార్, ఆలయ ఈవో, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.స్వామివారి దర్శనంతో కుటుంబానికి ఆధ్యాత్మికానందం కలిగిందని కమిషనర్ క్షితిజా తెలిపారు.

# కీసరలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా...

**కీసర, మేజర్ న్యూస్ (నవంబర్ 8):**



కీసర మండల కేంద్రంలోని బస్టాప్ వద్ద శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కాంగ్రెసు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి అధ్యక్షతన, గ్రామ శాఖ అధ్యక్షుడు జూపల్లి రవి ఆధ్వర్యంలో జరిగింది. నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ రెడ్డి మాట్లాడుతూ, “ప్రజల సంక్షేమమే తమ సంక్షేమంగా భావించి నిరంతరం ప్రజల అభివృద్ధి కోసం కృషి చేసే నాయకుడు రేవంత్ రెడ్డి గారు” అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ పన్నాల బుచ్చి రెడ్డి, కీసరగుట్ట దేవస్థాన ట్రస్ట్ బోర్డు సభ్యులు ముత్యాలు, సాయిలు, ప్రవీణ్, కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు కందాడి సత్తిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి కృష్ణ, మచాని (ఇండికా) జంగయ్య, చెర్లపల్లి కృష్ణా రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.